క్లుప్తంగా

జిల్లా ప్రజలకు హోలి శుభాకాంక్షలు : ఎస్పీ

నల్లగొండ: జిల్లా ప్రజలకు ఎస్పీ శరత్ చంద్ర పవార్ గురువారం ఒక ప్రకటనలో హోలి శుభాకాంక్షలు తెలిపారు. పండుగను ప్రశాంత వాతావరణంలో ఇతరులకు హాని కలిగించకుండా సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తామన్నారు. ప్రార్థనా మందిరాలకు వచ్చే వారిపై రంగులు చల్లవద్దన్నారు.

కలెక్టర్‌కు సన్మానం

నల్లగొండ టౌన్: సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ ఇలా త్రిపాఠిని కలిసి సన్మానించారు. వృద్ధులు, దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటున్నందుకు కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సముద్రాల మల్లికార్జున్, సుదర్శన్‌రెడ్డి, అశోక్, దేవేందర్‌రెడ్డి, భిక్షపతి పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ



దూది రాజు, సీఐ

మర్రిగూడ : నాంపల్లి సీఐగా దూది రాజు గురువారం మర్రిగూడ సర్కిల్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈయన హైదరాబాద్ జోన్ నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన అనంతు నవీన్‌కుమార్ హైదరాబాద్ జోన్‌కు బదిలీపై వెళ్లారు.

ఎమ్మెల్సీ సత్యంకు సత్కారం

చిట్యాల: ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యంను హైదరాబాద్‌లో గురువారం చిట్యాల మండలానికి చెందిన గీతా పనివారల సంఘం నాయకులు కలిసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గీతా పనివారల సంఘం జిల్లా కార్యదర్శి బొడిగె సైదులుగౌడ్, పల్లె శంకర్, సురిగి చలపతి, అంజనేయులు పాల్గొన్నారు.

బస్ సర్వీసు పునః ప్రారంభం

మునుగోడు: కొంత కాలంగా రద్దయిన మునుగోడు-నార్కట్‌పల్లి బస్సు సర్వీసును ఆర్టీసీ అధికారులు గురువారం పునః ప్రారంభించారు. ఇటీవల ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రత్తిపల్లి గ్రామానికి వెళ్తుండగా మార్గమధ్యలో సింగారం గ్రామ మహిళలు తమకు గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే.. సింగారం రత్తిపల్లి గ్రామాల మీదుగా నార్కట్‌పల్లికి బస్సు సర్వీసును నడిపించాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు.

స్వపరిపాలన దినోత్సవం



సుంకెనపల్లిలో స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

చిట్యాల: మండలంలోని సుంకెనపల్లి గ్రామ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు గురువారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించుకున్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఆ పాఠశాల హెచ్ఎం ఎస్.శాంతకుమారి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి.కల్పన, బి.అహల్య, ఎం.రాధిక పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

కేతేపల్లి: ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి విమర్శించారు. కేతేపల్లిలోని ఎస్ఎస్ఆర్ భవనంలో గురువారం నిర్వహించిన సీపీఎం మండల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చినవెంకులు, మండల కార్యదర్శి సీహెచ్.లూర్థుమారయ్య, కోట లింగయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన ఎస్‌సీఈఆర్టీ సభ్యులు

చిట్యాల: మండలంలోని చిట్యాల జెడ్పీహెచ్ఎస్, వట్టిమర్తి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను గురువారం ఎస్‌సీఈఆర్టీ(స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్) బృందం సభ్యులు మధుసూదన్‌రెడ్డి, మహమ్మద్ యాసిన్ సందర్శించారు. ఆయా పాఠశాల్లో ఎఫ్ఎల్ఎన్ లెర్నింగ్ ఇంప్రూమెంట్ ప్రోగాం తీరును వారు పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి అభ్యసన సామర్థ్యాలు, పఠనం తెలుసుకున్నారు. కార్యక్రమంలో సెక్టోరియల్ ఆఫీసర్ రామచంద్రయ్య, సీఆర్పీ జయకాంత్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి అందజేత

కనగల్ : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంబాల శివలీల గురువారం పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం విజయభార్గవి ఫౌండేషన్ సభ్యులు పోతులపాటి నాగమణి పాల్గొన్నారు.

కేతేపల్లి : భీమవరం జెడ్పీహెచ్ఎస్‌లో పదో తరగతి విద్యార్థులకు గురువారం ఎన్‌సీఎం ఫౌండేషన్ హాలియా ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో ఎన్‌సీఎం ఫౌండేషన్ చైర్మన్ నల్లగొండ ఆంజనేయులు, హెచ్ఎం కె భిక్షమయ్య, ఉపాధ్యాయులు రాపోలు పరమేశ్, జానకిరెడ్డి, వెంకటేశ్వర్లు, రమేష్, శివయ్య, శ్రీధర్, శేఖర్, నాగయ్య పాల్గొన్నారు.

ఏటీఎం లేక ప్రజల అవస్థలు !

- ఖాతాలో డబ్బులు ఉన్నా డ్రా చేసుకోలేని పరిస్థితి
- నగదు కోసం ఇతర ప్రాంతాలకు వెళ్తున్న ప్రజలు

తిప్పర్తి : మండల కేంద్రంలో ఏటీఎం సెంటర్ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బ్యాంకు ఖాతాలో డబ్బులు ఉన్నప్పటికీ అత్యవసర పరిస్థితుల్లో డ్రా చేసుకోవడానికి ఏటీఎం అందుబాటులో లేకపోవడంతో నానా తంటాలు పడుతున్నారు. తిప్పర్తి మండల కేంద్రం హైవేకు ఆనుకుని ఉండడంతో ఇతర జిల్లాలు, వివిధ ప్రాంతాలవారు నిత్యం ఈ రహదారి వెంట ప్రయాణిస్తుంటారు. అత్యవసరంగా డబ్బులు అవసరమైతే తిప్పర్తిలో ఏటీఎం లేకపోవడంతో డబ్బుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది.

మూడు బ్యాంకులు ఉన్నా..

తిప్పర్తి మండల కేంద్రంలో మూడు బ్యాంకులు ఉన్నాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తెలంగాణ



తిప్పర్తి మండల కేంద్రంలోని ఎస్‌బీఐ

గ్రామీణ బ్యాంకు, ఇటీవల సహకార బ్యాంకును కూడా ఏర్పాటు చేశారు. ఇవే కాకుండా మండలంలోని మామిడాల గ్రామంలో సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా కూడా ఉన్నప్పటికీ అక్కడ కూడా ఏటీఎం కేంద్రం ఏర్పాటు చేయలేదు. గతంలో మండల కేంద్రంలో ప్రైవేటు ఏటీయం ఇండిక్యాష్ ఉండేది. కానీ ఆరు నెలల క్రితం దానిని తీసివేశారు. ఏదైనా గుర్తింపు పొందిన బ్యాంకు ఏటీఎంను ఏర్పాటు చేసినట్లయితే బ్యాంక్ లావాదేవీలకు ఇబ్బందులు ఉండవని ప్రజలు పేర్కొంటున్నారు.

చేతిలో నగదు లేకపోవడంతో..

తిప్పర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలకు, పోలీస్ స్టేషన్‌కు ప్రజలు నిత్యం వివిధ అవసరాల నిమిత్తం వస్తుంటారు. చిన్నచిన్న అవసరాలకు డబ్బులు అవసరమైతే చేతిలో నగదు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. గూగుల్‌పే, ఫోన్‌పేలు అందరికీ లేకపోవడం, మరికొందరికి స్మార్ట్ ఫోన్‌లు లేకపోవడంతో ఇబ్బందులు తప్పడంలేదు. బ్యాంకు సెలవులు ఉన్నప్పుడు, ఉదయం, సాయంత్రం సమయంలో డబ్బులు అవసరం ఉన్నట్లయితే ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. అత్యవసరంగా డబ్బులు అవసరమైతే పెట్రోల్ బంకులు, ఇతర ప్రైవేటు వ్యక్తుల వద్ద కమీషన్ చెల్లించి డబ్బులు తీసుకుంటున్నారు. చిరు వ్యాపారులు తమకు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా వచ్చిన డబ్బులు డ్రా చేసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. బ్యాంకు అధికారులు స్పందించి తిప్పర్తి మండల కేంద్రంలో ఏటీఎం కేంద్రం ఏర్పాటు చేయాలని బ్యాంక్ ఖాతాదారులు, ప్రజలు కోరుతున్నారు.

సెలవు రోజుల్లో ఇబ్బందులు పడుతున్నాం



తిప్పర్తి మండల కేంద్రంలో మూడు బ్యాంకులు అందుబాటులో ఉన్నప్పటికీ ఏటీఎం లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నాం. బ్యాంకులకు సెలవు రోజుల్లో సాయంత్ర సమయంలో డబ్బులు అవసరం ఉన్నప్పుడు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. బ్యాంకు అధికారులు స్పందించి తిప్పర్తి మండల కేంద్రంలో ఏటీఎం కేంద్రం ఏర్పాటు చేయాలి.

–కందుకూరి శ్రీనివాస్, వ్యాపారి, తిప్పర్తి

ఏటీఎం ఏర్పాటు చేయాలి



తిప్పర్తి మండల కేంద్రంలో ఏటీఎం ఏర్పాటు చేయాలి. చిరు వ్యాపారులకు ఫోన్‌పే, గూగుల్‌పే ద్వారా వచ్చిన డబ్బులు అవసరాల కోసం డ్రా చేయడానికి ఏటీఎం లేదు. దీంతో ఇబ్బందికరంగా ఉంది. ఫోన్‌పే, గూగుల్ పే అప్పుడప్పుడు మొరాయిస్తుంటాయి. ఏటీఎం కేంద్రం ఉంటేనే ప్రజల అవసరాలకు సరిగ్గా ఉపయోగపడుతుంది.

–ఎస్‌కే ఉస్మాన్, పాన్‌షాప్, తిప్పర్తి

ప్రతిపాదనలు పంపించాం

తిప్పర్తి మండల కేంద్రంలో ఏటీఎం ఏర్పాటు చేయడానికి ఎస్‌బీఐ తరఫున ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించాం. అనుమతులు వచ్చిన వెంటనే ఏటీఎం ఏర్పాటు చేస్తాం.

–బాలు, ఎస్‌బీఐ మేనేజర్, తిప్పర్తి

ఇళ్ల కేటాయింపులో అపోహలు వద్దు

నల్లగొండ: మున్సిపాలిటీ పరిధిలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులో లబ్ధిదారులు అపోహలకు గురికావొద్దని కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, అబ్బగోని రమేష్‌గౌడ్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టించి ఐదు సంవత్సరాలు కాలయాపన చేసి ఎన్నికల ముందు డ్రా తీసి ఇళ్లు కేటాయించిందన్నారు. ప్రస్తుతం ఇవి నివాసానికి పనికిరావన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠితోపాటు వివిధ శాఖల అధికారులతో కలిసి ఇళ్లను సందర్శించి చేపట్టాల్సిన సౌకర్యాలపై మంత్రి కోమటిరెడ్డి దృష్టికి తీసుకెళ్లామన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు అన్ని సౌకర్యాలు కల్పించి మంత్రి కోమటిరెడ్డి చేతులమీదుగా గతంలో ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఇంటి తాళాలు అం



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి

దజేస్తామన్నారు. ప్రతిపక్షాలకు పనిలేక లబ్ధిదారులను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బుర్రి యాదయ్య, బొజ్జ శంకర్, దుబ్బ అశోక్ సుందర్, గురిజ వెంకన్న, చింతపల్లి గోపాల్, పెరిక హరిప్రసాద్, పెరిక అంజయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎండిపోయిన వరి చేల పరిశీలన

నకిరేకల్ : ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా సీపీఎం నాయకులు గురువారం నకిరేకల్ మండలం నెల్లిబండ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎండిపోయిన వరిచేలను పరిశీలించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, పార్టీ నాయకులు యానాల వెంకట్‌రెడ్డి, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన

నల్లగొండ: పానగల్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి పి.స్వాతి ఆహార ఫోర్టిఫికేషన్ (ఆహార శక్తివర్ధకత)పై ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్. శివశంకర్‌రెడ్డి, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శిల్ప తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు ఫిర్యాదు

చిట్యాల: గుండ్రాంపల్లి గ్రామ పరిధిలో శ్రీరామలింగేశ్వర స్వామి గుట్టకు సమీపంలోని చెట్లను నరికివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గురువారం ఆ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు రెవెన్యూ అధికారులకు, అటవీశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఇరవై ఏళ్ల పైబడిన చెట్లను గ్రామస్తులకు, అధికారులకు సమాచారం లేకుండా నరికివేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బుస్సు నర్సింహ, కోయగూర నర్సింహ, బొడిగె లక్ష్మయ్య, సాయిలు, నర్సింహ, అంజన్‌కుమార్ పాల్గొన్నారు.

ఉత్కంఠ రేపిన కళేబరం బస్తా

మర్రిగూడ : మండల కేంద్రంలోని ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయం సమీపాన ఉన్న బస్తాలో ఉన్న కళేబరాన్ని చూసి కార్యాలయ సిబ్బంది ఒక్కసారిగా టెన్షన్‌కు గురయ్యారు. నిరుపయోగంగా ఉన్న పాత కార్యాలయం గదిలో ఉన్న బస్తాపై ఈగలు వాలుతూ దుర్వాసన వెదజల్లుతుండడంతో ఈ విషయాన్ని కొందరు పోలీసులకు చేరవేశారు. ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి అక్కడికి చేరుకొని బస్తాను తెరిపించి చూడగా గేదె దూడ కళేబరంగా గుర్తించారు. కళేబరాన్ని పంచాయతీ సిబ్బంది ద్వారా అక్కడి నుంచి తొలగింపచేశారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కనగల్: దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానిత వ్యక్తులు గ్రామాల్లో సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని చండూరు సీఐ కె.ఆదిరెడ్డి అన్నారు. గురువారం కనగల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

నల్లగొండ: పట్టణంలోని 21 వార్డులో కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ ఇబ్రహీం గురువారం ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, అబ్బగోని రమేష్‌గౌడ్, మారగోని నవీన్‌కుమార్‌గౌడ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

నల్లగొండ టౌన్: పట్టణంలోని వార్డుల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సయ్యద్ హాశం మాట్లాడుతూ సీపీఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఈ నెల 1 నుంచి 10వ తేదీ వరకు పట్టణంలో ప్రజల సమస్యలను పరిశీలించి మున్సిపల్ కమిషనర్‌కు విన్నవించామన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎండీ సలీం, పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నరసింహ, దండెంపల్లి



వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

సరోజ, కోట్ల అశోక్‌రెడ్డి, గాదె నరసింహ, పాక లింగయ్య, మధుసూదన్‌రెడ్డి, నరేష్, అరుణ, సైదాచారి, రవీందర్, సర్దార్ అలీ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న కంచర్ల రమాదేవి

నల్లగొండ టూటౌన్ : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను గురువారం నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. భూపాల్‌రెడ్డి సతీమణి రమాదేవి కేక్ కట్‌చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు, వారి సహాయకులకు అల్పాహారం అందజేశారు. అదేవిధంగా పెద్ద గడియారం సెంటర్‌లో బీఆర్‌టీయూ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా జాగృతి అధ్యక్షుడు బోనగిరి దేవేందర్ కేక్ కట్ చేశారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున ఆధ్వర్యంలో ఉమెన్స్ కాలేజీ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. ఆయా కార్యక్రమాల్లో సింగం రామ్మోహన్, కొండూరు సత్యనారాయణ, వెంకన్న, జంగయ్య, యాదయ్య, రాములు, అశోక్, మహేందర్‌రెడ్డి, యాదగిరిగౌడ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : పట్టణంలోని మెయిన్ సెంటర్‌లో బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు డాక్టర్ నలగాటి ప్రసన్నరాజ్, యల్లపురెడ్డి సైదిరెడ్డి, చల్లాకృష్ణారెడ్డి, సైదులు, వెంకటాద్రి, సోమయ్య, మిథున్, సుందర్, కృష్ణ, రమేష్, రాజశేఖర్, అంజయ్య, సతీష్, వెంకన్న, జమాల్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో ముందస్తుగా హోలి సంబరాలు

మర్రిగూడ : మండలంలోని దామెరబీమనపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులు ముందస్తుగా హోలి సంబరాలు నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఉదావత్ లచ్చిరాం, ఉపాధ్యాయురాలు మంజులత, విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా రాంరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు హోలి వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నీరుడు అంజయ్య, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రత్నకుమారి పాల్గొన్నారు.

కిష్టాపురంలో హోలీ సంబరాలు

మునుగోడు: మండలంలోని కిష్టాపురం గ్రామ ప్రజలు గురువారం హోలీ సంబరాలు జరుపుకు



మర్రిగూడ : దామెరభీమనపల్లి పాఠశాలలో హోలి ఆడుతున్న చిన్నారులు

న్నారు. ఆ గ్రామ ప్రజలు ప్రతి ఏటా ఆ గ్రామ వేణుగోపాలస్వామి ఆలయ ఉత్సవాలు ముగింపు సందర్భంగా హోలీ పండుగ జరుపుకోవడం ఆనవాయితీ.



పోలీస్ స్పోర్ట్స్ మీట్ సందర్భంగా జిల్లా కేంద్రంలో మార్చ్‌ఫాస్టులో పాల్గొన్న ఆర్మ్‌డు రిజర్వు పోలీసులు



షాట్‌పుట్ వేస్తున్న మహిళా ఎస్ఐ



వాలీబాల్ ఆడుతున్న పోలీసులు

శిశు మరణాలు లేని జిల్లాగా తీర్చిదిద్దాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ: శిశు మరణాలు లేని జిల్లాగా నల్లగొండను తీర్చిదిద్దాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం నల్లగొండలోని ఉదయాదిత్య భవన్‌లో మిర్యాలగూడ డివిజన్ పరిధిలో శిశు మరణాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ప్రసవానంతరం శిశువులు చనిపోవడాన్ని తగ్గించాలని, ఇందుకు వైద్య ఆరోగ్యశాఖతోపాటు, మహిళా, శిశు సంక్షేమ శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. అవగాహనలోపం, మూఢనమ్మకాలు, సకాలంలో వైద్యం అందకపోవడం వల్ల శిశువులు చనిపోవడానికి వీల్లేదన్నారు. సాధ్యమైనంత వరకు వారిని బతికించేందుకు కృషి చేయాలన్నారు. అన్ని పీహెచ్‌సీలు, సబ్ సెంటర్లలో ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు సిద్ధంగా ఉంచాలన్నారు. వైద్యులు ప్రతినెలా రెండుమార్లు ఆశా కార్యకర్తలు, ఏఎన్



మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

ఎంలతో సమావేశం ఏర్పాటు చేసి శిశు మరణాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డీసీహెచ్ఎస్ మాతృనాయక్, డాక్టర్లు వసుంధర, స్వరూప, డిప్యూటీ డీఎంహెచ్‌ఓలు, వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలని ధర్నా



ధర్నా చేస్తున్న నాయకులు

చిట్యాల: మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ చిట్యాల మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట గురువారం సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ పాల్గొని మాట్లాడుతూ మున్సిపాలిటీలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు చేయాలన్నారు. ఇంటి పన్నుపై రెండు శాతం వడ్డీ రద్దు చేయాలని కోరారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ వీరేందర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, పార్టీ పట్టణ కార్యదర్శి బొబ్బలి సుధాకర్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు అర్రూరి శ్రీనివాస్, ఐతరాజు యాదయ్య, లడే రాములు, గుడిసె లక్ష్మీనారాయణ, అర్జున్, జిట్ట స్వామి, సుగుణమ్మ, నాగయ్య, రమాదేవి, బాబురావు, ఎల్లేష్, కిరణ్, వెంకన్న పాల్గొన్నారు.

మూడో రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ దీక్షలు

నల్లగొండ టౌన్: సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్, అందె రాంబాబు డిమాండ్ చేశారు. గురువారం కలెక్టరేట్ వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడో రోజు దీక్షల్లో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఇరిగి శ్రీశైలం, కూరపాటి కమలమ్మ, బొజ్జ దేవయ్య, పెరిక శ్రీనివాస్, కొత్త వెంకన్న, వెంకట్, కసిరెడ్డి చైతన్యారెడ్డి, హరి, జలంధర్, సైదులు, లక్ష్మారెడ్డి, నరేష్, లక్ష్మి, రేణుక, పార్వతమ్మ పాల్గొన్నారు.

నకిరేకల్ : ఎస్సీ వర్గీకరణ చట్టం అమలయ్యే వరకు గ్రూప్స్ పరీక్షల ఫలితాలు నిలిపివేయాలని కోరుతూ నకిరేకల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గురువారం నిరాహార దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మార్పీఎస్ కోఆర్డినేటర్ బోడ సునీల్ మాదిగ, చిట్టిపాక అంజయ్య, చెట్టుపల్లి రాజు, మాచర్ల సుదర్శన్, చెడిపల్లి వెంకన్న, జిల్లా లింగయ్య పాల్గొన్నారు.

చిట్యాల: ఎస్సీ వర్గీకరణకు అనుగుణంగా ఉద్యోగ నియామకాలు చేపట్టాలని నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జ్ మేడి శంకర్ మాదిగ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన రిలే నిరాహార దీక్షలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా ప్రధానకార్యదర్శి ఎరసాని గోపాల్, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు నోముల పురుషోత్తం, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మేడి కృష్ణ, ప్రధాన కార్యదర్శి కావలి కృష్ణ, పట్టణ అధ్యక్షుడు పాల రమేష్, మంకాల శ్రీను పాల్గొన్నారు.



నల్లగొండ టౌన్: దీక్ష చేస్తున్న నాయకులు

కేతేపల్లి: ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం కేతేపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరసన దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి వంగూరి ప్రసాద్, ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ నకిరెకంటి వెంకటరత్నం, చిలుముల లక్ష్మయ్య, రవి, మురళి, వంగూరి ప్రశాంత్, తేజ, నరేష్, మోజేష్, సురేష్, ప్రేమ్ కుమార్, మాతంగి ఉదయ్, కిరణ్ పాల్గొన్నారు.

చండూరు : ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చండూరులో చేపట్టిన రిలే దీక్షలు గురువారం మూడో రోజుకు చేరాయి. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి నల్లగంటి రమేష్, మండల అధ్యక్షుడు ఆకారపు యేసు మాదిగ, శంకర్, సురేష్, శ్రవణ్, పోలే గిరి, వాసు , ఉపేందర్, దాసు పాల్గొన్నారు.

మర్రిగూడ : మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష గురువారం మూడో రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ముదిగొండ రమేష్‌మాదిగ, దామెర సత్తయ్య, మైలారపు రాజు, యాచారం శివకుమార్ పాల్గొన్నారు.

నీటి వసతి ఆధారంగా వరి సాగు చేయాలి

మునుగోడు: రైతులు తమకున్న నీటి వసతి ఆధారంగానే వరి సాగు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పద్మజ సూచించారు. గురువారం మండలంలోని పులిపలుపుల గ్రామంలో ఎండిపోయిన వరి పంటలను ఆమె పరిశీలించారు. అనంతరం రైతువేదికలో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి రైతులకు పలు సూచనలు చేశారు. అంతంతమాత్రంగా నీటి వసతి ఉంటే మెట్ట పంటలు సాగుచేయాలన్నారు. భూగర్భ జలాలు అడుగంటి ఎండిపోయిన బోర్ల వద్ద ఇంకుడు గుంతలు తీసుకోవాలన్నారు. వరి పంటకు అధికంగా క్రిమిసంహారక మం



ఎండిపోయిన వరి పంటను పరిశీలిస్తున్న ఏఓ

దులు పిచికారీ చేయొద్దని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ నర్సింహ, రైతులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

దయాలసిస్ కేంద్రంలో కిడ్నీ డే

మర్రిగూడ : మండల కేంద్రంలో సీహెచ్‌సీలో ఏర్పాటు చేసిన దయాలసిస్ కేంద్రంలో గురువారం నేషనల్ కిడ్నీ డే నిర్వహించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ శంకర్‌నాయక్, డయాలసిస్ కేంద్రం ఇన్‌చార్జ్ గౌతమ్, డీఈఓ సంధ్య, హెడ్ నర్స్ మంజుల, గిరి యాదయ్యలు పాల్గొన్నారు.

మంచి నీటి మోటార్ మంజూరు

మునుగోడు: మండలంలోని పలివెల గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారానికి బోరు మోటారుకు ఎస్‌డీఎఫ్ నిధుల రూ. లక్షా 20 వేలు మంజూరయ్యాయి. గురువారం పంచాయతీ కార్యదర్శితోపాటు గ్రామస్తులు తమ గ్రామంలో నీటి సమస్య పరిష్కారానికి మోటారు అందించాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కోరగా వెంటనే ఆయన ఎస్‌డీఎఫ్ నిధుల ద్వారా మోటారు పంపినట్లు ఆ గ్రామస్తులు తెలిపారు.

అశోక్‌కు నివాళి

నల్లగొండ టౌన్: పెద్దబండ ప్రాంతంలో సమస్యల పరిష్కారానికి కొత్త అశోక్ చేసిన కృషి మరువలేనిదని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. గురువారం పెద్దబండలో కొత్త అశోక్ స్థూపాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో పాక లింగయ్య, ఎండీ. సలీం, దండంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, నర్సింహ, అశోక్‌రెడ్డి, అవుట రవీందర్ పాల్గొన్నారు.

డంపింగ్ యార్డులో చెత్త దగ్ధం

మర్రిగూడ : కమ్మగూడ గ్రామంలో గల డంపింగ్ యార్డులో చెత్త గురువారం దగ్ధమైంది. గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టడంతో డంపింగ్ యార్డులోని చెత్త దగ్ధమైనట్లు గ్రామస్తులు తెలిపారు.

బహిరంగ వేలం నిర్వహించాలని తీర్మానం

నార్కట్‌పల్లి : స్థానిక మేజర్ గ్రామ పంచాయతీలో పశువుల సంతకు బహిరంగ వేలం నిర్వహించాలని గ్రామస్తులు గురువారం గ్రామసభలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. వేలం ద్వారా వచ్చిన ఆదాయాన్ని గ్రామాభివృద్ధికి ఉపయోగించాలని అధికారులకు సూచించారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

శాలిగౌరారం: వంగమర్తి గ్రామంలో శాలిగౌరారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సూర్యాపేట లయన్స్ కంటి హాస్పిటల్ నేతృత్వంలో గురువారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని తహసీల్దార్ యాదగిరి ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దేవేందర్, కంటి వైద్యురాలు స్వాతి, క్లబ్ అధ్యక్షుడు డెంకెల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవం

నకిరేకల్ : పట్టణంలోని ఏవీఎం విద్యాసంస్థల ఆవరణలో శ్రీ సాయిబాబా ఆలయ 24 వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులతో లక్ష పుష్పార్చన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. కాంగ్రెస్ నేత దైద రవీందర్, కందాల పాపిరెడ్డి, విద్యాసంస్థల చైర్మన్ కందాల లక్ష్మి, ప్రిన్సిపాల్ కందాల స్వప్నారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, అడ్మినిస్ట్రేటర్ శ్రీకాంత్‌రెడ్డి, పూర్ణచందన్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, శంకర్‌గౌడ్, ఉపేందర్ పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న ప్రశ్నపత్రాలు

మర్రిగూడ : మండల కేంద్రంలోని ఆదర్శ హైస్కూల్‌లో ఈ నెల 21 నుంచి ఏప్రిల్ 4 వరకు నిర్వహించే పదో తరగతి వార్షిక ప్రశ్నపత్రాలు గురువారం జిల్లా కేంద్రం నుంచి మర్రిగూడ పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నాయి. ప్రశ్నపత్రాల పెట్టెలను ఎంఈఓ బిట్టు శ్రీనివాస్, సీఎస్‌లు అనంతరెడ్డి, పద్మాచారి, డీఓలు సుందరయ్య, శ్రీనివాసరావులు పరిశీలించి స్టేషన్‌లో డిపాజిట్ చేశారు.

18న సంత వేలం పాట

మునుగోడు: మండల కేంద్రంలో ప్రతి గురువారం జరిగే పశువులు, కూరగాయల సంత లీజుకు ఇచ్చేందుకు ఈ నెల 18వ తేదీన వేలం పాట నిర్వహించనున్నట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనేవారు పశువుల సంతకు రూ. 80వేలు, కూరగాయల సంతకు రూ. 40వేల చొప్పున డీడీలు తీసి ఈ నెల 17వ తేదీలోపు చెల్లించి వేలంలో పాల్గొనాలని కోరారు.